క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



బచ్చన్నపేట: బచ్చన్నపేట నూతన ఎస్సైగా కంకల సతీష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన శ్రావణ్‌కుమార్ కొడకండ్లకు బదిలీపై వెళ్లారు. ఎస్సై సతీష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని తెలిపారు.

స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్సైగా నాగరాజు..



స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ నూతన ఎస్సైగా జె.నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఘన్‌పూర్ ఎస్సైగా పనిచేసిన శ్రావణ్‌కుమార్ బదిలీపై కొడకండ్లకు వెళ్లగా ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై నాగరాజు స్టేషన్‌ఘన్‌పూర్‌కు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన మర్యాదపూర్వకంగా ఏసీపీ డి.రఘుచందర్‌ను, సీఐ ఎ.రాఘవేందర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తానన్నారు.

అగ్నిమాపక అధికారిగా శ్రీరాములు..



పాలకుర్తి టౌన్: నియోజకవర్గంలోని అగ్నిమాపక కేంద్రం అధికారిగా చెలిమల్ల శ్రీరాములు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నల్గొండ జిల్లా హాలియా మండల కేంద్రంలో పనిచేసిన ఆయన పదోన్నతిపై పాలకుర్తికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విధినిర్వహణలో ఉన్నత సేవలు అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు.

సీఐగా పదోన్నతి

జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ ఎస్సైగా గత కొద్ది రోజులుగా పని చేస్తున్న శంకర్‌నాయక్ సీఐగా పదోన్నతి పొందారు. ఈ మేరకు హనుమకొండలో వరంగల్ సీపీ రంగనాథ్‌ను శంకర్ నాయక్ మర్యాద పూర్వకంగా సోమవారం కలసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విశ్రాంత హెచ్‌ఎం మృతి



సత్యనారాయణ (ఫైల్)

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గోపాల సత్యనారాయణ(77) బాత్రూంలో జారిపడి గాయాలతో హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. జనగామ గీతానగర్‌లో నివాసం ఉంటున్న గోపాల సత్యనారాయణ వారం రోజుల క్రితం బాత్రూంలో జారిపడి గాయపడటంతో ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం గుండెపోటుతో మృతిచెందాడు. సత్యనారాయణ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుమారుడు వేణు అమెరికాలో ఉండగా అతను వచ్చాక బుధవారం జనగామలో దహనసంస్కారాలు నిర్వహించనున్నట్లు గ్రా మస్తులు తెలిపారు. గోపాల సత్యనారాయణ ఏటూర్‌నగరం, రామన్నగూడెం, కంచనపల్లి, భాంజీపేట, రఘునాథపల్లి, గబ్బెట పాఠశాలల్లో సుదీర్ఘ కాలంగా హెచ్‌ఎంగా సేవలు అందజేశారు. మృతుడికి భార్య జయమ్మతో పాటు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు వేణు ఉన్నారు.

మణిపూర్‌లో మహిళలపై అఘాయిత్యాలు బాధాకరం

దేవరుప్పుల: మణిపూర్ రాష్ట్రంలోని మహిళలపై సామూహిక అఘాయిత్యాలు, అత్యాచారాలకు పాల్పడం బాధాకారమని ఉగ్రుపుర సెంటినరీ బాప్టిస్ట్ చర్చి సంఘం ప్రతినిధి రంగార లింగారావు అన్నారు. సోమవారం మండలం కేంద్రంలోని సూర్యాపేట–జనగామ రహదారిపై మహిళలతో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాస్టర్లు బద్రుపాల్, జాన్‌పాల్, సునీత పాల్గొన్నారు.

నియామకం

దేవరుప్పుల: జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మడికొండ కరుణాకర్ ,కేమిడి చంద్రశేఖర్ నియామకం అయినట్టు ఆ విభాగం జిల్లా అధ్యక్షుడు మిన్నలపురం జలంధర్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసరపు కరుణాకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చాడగొండ రమేష్ రెడ్డి,ఉదయ్ పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్రగాయాలు

జనగామ రూరల్: తాటి చెట్టుపైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం సాయంత్రం పసరమడ్లలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలి పిన వివరాల ప్రకారం.. పసరమడ్లకు చెందిన కుర్రెలం శివకుమార్ రోజుమాదిరిగా కల్లుగీసేందుకు తాటి చెట్టు ఎక్కగా మోకు జారి కిందపడటంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచనమేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. కాగా, విషయం తెలుసుకున్న ఎంపీపీ మేకల కళింగరాజు ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడారు.

పేస్కేల్ జీఓ విడుదలపై హర్షం

స్టేషన్‌ఘన్‌పూర్: వీఆర్‌ఏలకు రాష్ట్ర ప్రభుత్వం పేస్కేల్ జీఓను విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్‌ఏల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి సోమవారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి బాణాసంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, ఆర్‌ఐలు అర్జున్, రవీందర్, సత్యనారాయణ, దేవేందర్, వీఆర్‌ఏలు జయరాజ్, శ్రీనివాస్, రాము, రమ్య జ్యోతి, అనీల్, రాజ్‌కుమార్, రాజు, వెంకట్రాజ్యం, శివ, అశోక్, రాజేశ్వరి పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

బచ్చన్నపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్‌ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందులకు వారు సీఎం చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎద్దు రామకృష్ణ, గౌరవాధ్యక్షులు బాలకృష్ణ, ఉపాధ్యక్షులు గొడుగు బాలరాజు, సభ్యులు శ్రీనివాస్, మహేష్, వనలేశ్వర్, భాస్కర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు



బచ్చన్నపేటలో..

డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ల అందజేత



ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

జనగామ: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం యవతకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే సొంత ఖర్చులతో డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పిస్తుండగా, ఇప్పటి వరకు 11వేల స్లాట్ బుకింగ్‌లు చేశారు. ఇందులో 6వేల మందికి పైగా లర్నింగ్ లైసెన్స్‌లు రాగా, మరో 8వేలకు పైగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తన సొంత నియోజకవర్గంలో అర్హులుగా ఉండి, ఇప్పటి వరకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరూ కూడా ఉండవద్దనే ఉద్దేశ్యంతో ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిమ్మతి మహేందర్‌రెడ్డి, ఉల్లెంగులు సందీప్, పేర్ని స్వరూప, మిద్దెపాక లెనిన్, సతీష్, రాజు తదితరుఉ ఉన్నారు.

విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న హరగోపాల్‌గౌడ్

కొడకండ్ల: పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమై విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని ఎస్‌ఎస్‌యూఐ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు దేశగాని హరగోపాల్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌ను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 600లకు పైగా విద్యార్థులున్న పాఠశాలలో మూత్రశాలలకు డోర్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మధ్యాహ్న భోజనం కూడా మెనూ ప్రకారం పెట్టడం లేదని ఆరోపించారు. అధికారులు స్పందించి టాయిలెట్స్‌కు డోర్స్ ఏర్పాటు చేయించి, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ఇద్దరు స్కావెంజర్లను నియమించాలని ఆయన కోరారు. నియోజకవర్గ ఎస్‌ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు వంశీగౌడ్, కార్యదర్శి బొమ్మగాని గణేష్, వీరదాస్ గణేష్, సతీష్, మని, వినయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న రమేశ్

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమీపాన పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారంతో 19వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు వంటవార్పు చేసి నిరసన తెలిపారు. కాగా, సీపీఎం నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు. జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు కందాలోజు రాజు, కార్యదర్శి రావుల జగన్నాధం, కొడెపాక శ్రీను, కుంభం రాజు, చిరంజీవి, నాగరాజు తదితరులుండగా సంఘీభావం తెలిపిన వారిలో సీపీఎం నాయకులు యాకయ్య, గంగయ్య, సుధాకర్, శ్రీనివాస్, మహేందర్, మల్లయ్య ఉన్నారు.

పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన

తరిగొప్పుల: జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె 19వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సోమవారం చెడు వినకు, చెడు మాట్లాడకు, చెడు చూడకు అనే నినాదంతో వినూత్నంగా నిరసన తెలిపారు. కృష్ణమూర్తి, రామచంద్రం, రాంనారాయణ ఉన్నారు.

రఘునాథపల్లి: డిమాండ్ల సాధన కోసం మండల పరిషత్ వద్ద పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. ఈ సందర్భంగా జీపీ కార్మికులు శిబిరంలో చేతులతో కండ్లు, నోరు, చెవులు మూసుకొని నిరసన తెలిపారు. సంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగోని రాజేష్, రాపోలు రాజ్‌కుమార్, బుస్సారి సత్యనారాయణ, భిక్షపతి, నల్ల రాజయ్య, ఎండి యూసుఫ్‌మియా ఉన్నారు.

కొడకండ్ల: ప్రభుత్వం మొండి వైఖరిని వీడి తమ డిమాండ్‌లను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మెను కొనసాగించి ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేశారు.

బీఎస్పీ నాయకుల సంఘీభావం

బచ్చన్నపేట: జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 19వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బీఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షుడు బిళ్వగాళ్ల సిద్ధయ్య, మండల అధ్యక్షుడు సురేష్ సోమవారం సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

జీపీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు

దేవరుప్పుల: నిత్యం ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా గ్రామాల్లో సేవలు చేస్తున్న జీపీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని పీపీసీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. సోమవారం జీపీ కార్మికులు చేపడుతున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి సమ్మెను ప్రారంభించి మాట్లాడారు. నాయకులు బత్తిని వెంకన్న, రమేష్, శ్రీరాములు, సత్యనారాయణ, కుమార స్వామి, సురేష్, రాజేష్ నాయక్, బార్గవ్, పాల్గొన్నారు.

డబుల్‌బెడ్రూం ఇళ్లల్లో అక్రమ చేరికలు నిలువరించాలి

దేవరుప్పుల: గ్రామ సభల ద్వారా ఎంపిక ప్రక్రియ చేయకముందే డబుల్‌బెడ్రూం ఇళ్లల్లో అక్రమ చేరికలను నిలువరించాలని అనిల్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలోని కొత్తకాలనీ సమీపంలో ప్రభుత్వం నిర్మించిన 20 అసంపూర్తి డబుల్‌బెడ్రూం ఇళ్లలోకి లబ్ధిదారుల ఎంపిక కాకముందే ముందస్తు గృహ ప్రవేశాలు చేశారని తహసీల్దార్ ఎడ్ల రవీందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. దళితులు మహేష్, కళ్యాణ్, రాజు, ఎల్లయ్య, ఎలేంద్ర పాల్గొన్నారు.

మరుగుదొడ్లు, స్నానపు గదులు ప్రారంభం



నూతన నిర్మాణాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జనగామ: రాష్ట్ర పురపాలిక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు స్థానిక రాజీవ్‌నగర్‌లోని నిరుపేద కుటుంబాలకు నిర్మించిన మరుగుదొడ్లు, స్నానపు గదులను సోమవారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రారంభించారు. నిరుపేదల అభ్యున్నతి కోసం డాక్టర్ సుగుణాకర్ స్పందించిన తీరు అభినందనీయమన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



జనగామ రూరల్: కళాకారుల ప్రదర్శన



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్

జనగామ రూరల్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కళాకారులు ప్రజలకు సూచించారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జగ్రత్త చర్యల్లో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంతోపాటు చీటకోడూరులో కళాజాతా నిర్వహించారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాకారులు గట్టగల్ల సంజీవ, బానోత్ గణేష్ బృందాలు ప్రజలకు అవగాహన కల్పించారు. సారధి కళాకారులు పిన్నింటి రత్నం, సోమన్న, కనుకరాజు, శ్రీనివాస్, బావండ్లపల్లి చిరంజీవి, చందు, పద్మ, మమత, చామంతి ఉన్నారు.

బచ్చన్నపేట: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల కేంద్రంలోని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. వేడివేడి పదార్థాలను తినాలని, వంట పాత్రలపై మూతలు పెట్టడం మరువకూడదన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా అందుబాటులోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. వైద్యులు సిద్ది సుదర్శన్‌రెడ్డి, స్వప్నరాథోడ్, రూపాదేవి, సిబ్బంది శ్రీనివాస్, శ్వేత పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీలకు కనీస వేతనం ఇవ్వాలి



సీఐటీయూలో చేరుతున్న మెప్మా ఆర్పీలు

జనగామ: మెప్మాలో పని చేస్తున్న ఆర్పీలకు కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొట్ల శ్రీనివాస్, రాపర్తి రాజు, జోగు ప్రకాష్ సమక్షంలో మెప్మా ఆర్పీలు సీఐటీయూలో చేరారు. అనంతరం మెప్మా ఆర్పీల యూనియన్ అధ్యక్షురాలు బొట్ల ప్రశాంతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాపర్తి రాజు మాట్లాడుతూ ఆర్పీలపై పని భారం, వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. వాసవి, రేవతి, వసంత, రాజలక్ష్మి, జ్యోతి, శాం త, సమత, నర్మద, సమీనాబేగం, సుమలత, సంధ్య, సరిత, పుష్ప పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



జనగామ: జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య



రఘునాథపల్లిలో..

బీఆర్‌ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, ఐటీ, మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి, పండ్లు, స్వీట్లు, దుప్పట్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు. చిల్పూరు ఆలయంలో కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణకు కాబోయే సీఎం కేటీఆర్‌అని, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, తండ్రి సీఎం కేసీఆర్‌కు తగ్గ తనయుడిగా, యువతకు స్ఫూర్తిగా, యూత్ ఐకాన్‌గా తనదైన శైలిలో కేటీఆర్ పనిచేస్తున్నారని కొనియాడారు. అయా కార్యక్రమాల్లో జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



పాలకుర్తిలో..



బచ్చన్నపేటలో..



లింగాలఘణపురం: జీడికల్‌లో పూజలు



నర్మెటలో మొక్కలు నాటుతున్న నాయకులు



చిల్పూరు: పూజలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



కొడకండ్ల: కేక్ కట్ చేస్తున్న రామోజీ

పశువుల కొట్టాల్లా మారిన డబుల్‌బెడ్రూం ఇళ్లు



డబుల్‌బెడ్రూం ఇళ్లలో పశువులు

కొడకండ్ల: గూడు లేని పేదలకు నివాసాలుగా ఆశ్రయం కావాల్సిన డబుల్‌బెడ్రూం ఇళ్లు పశువుల కొట్టాలుగా మారిన వైనం రామవరం గ్రామంలో నెలకొంది. గ్రామంలో బీసీ కాలనీలో 15 డబుల్‌బెడ్రూం ఇళ్ల నిర్మాణం ప్రారంభించి స్లాబ్ వరకు పూర్తి చేశారు. దాదాపు ఏడాది కాలంగా కాంట్రాక్టర్ మిగిలిన పనులు చేపట్టకపోవడంతో ఇళ్ల నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. అసంపూర్తిగా నిల్చిపోయిన డబుల్‌బెడ్రూం ఇళ్లు పశువులకు కొట్టాలుగా మారడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అసంపూర్తి ఇళ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఏసీసీ రఘుచందర్, సీఐ సంతోష్

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల బైపాస్ వద్ద సోమవారం ఏసీపీ రఘుచందర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. అదేవిధంగా డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు కూడా నిర్వహించారు. ఈ తనిఖీల్లో సీఐ సంతోష్, రఘునాథపల్లి ఎస్సై రఘుపతి, పోలీసు సిబ్బందితోపాటు తదితరులు పాల్గొన్నారు.

స్వయం సమృద్ధికి పాటుపడాలి

దేవరుప్పుల: ఆర్థిక సాధికారత సాధించేందుకు స్వయం సమృద్ధి కోసం మహిళలు పాటుపడాలని ఎంపీపీ బస్వ సావిత్రి అన్నారు. సోమవారం సీతారాంపురంలో కుట్టు మిషన్ శిక్షణ పొందుతున్న మహిళలకు సామగ్రిని పంపిణీ చేశారు. డీఆర్‌డీఏ, ఎర్రబెల్లి చారిటుబుల్ ట్రస్టు సహకారంతో అందించే ఉచిత శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రెడ్డి రాజుల రమేష్, మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, ఐకేపీ ఏపీఓ వెంకట్ రెడ్డి, సీసీ రామచందర్, వీఓఏలు సోమలక్ష్మి, మహిళ సంఘాల ప్రతినిధులు, వార్డు సభ్యులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పీరీల ఊరేగింపు



పాలకుర్తి: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం పీరీల సందడి నెలకొంది. పీరీలను ఎత్తుకొని గ్రామంలో తిప్పుతూ పండుగ చేసుకోనున్నారు. ఈ నెల 29న మొహర్రం పర్వదినం సందర్భంగా గ్రామాల్లో పీరీల ఊరేగింపు చేపట్టారు. దాసరి మధు, మామిండ్ల యాకయ్య, బండి కొండయ్య, చిట్యాల ఎల్లయ్య, జీడి సమ్మయ్య పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

రఘునాథపల్లి: జిల్లా కేంద్రంలో ఈ నెల 28న నిర్వహించే తెలంగాణ సాయుద పోరాటయోధుడు, అమరజీవి కాంమ్రేడ్ ఏసిరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు హాజరు కానున్నట్లు తెలిపారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నాగరాజు, మండల కార్యదర్శి మహేందర్, మైలారపు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, దావీద్ పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..

స్టేషన్‌ఘన్‌పూర్: బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి, రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామాల నుంచి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 30 మంది బీఆర్‌ఎస్ నియోజకవర్గ మహిళా అధికార ప్రతినిధి నాగపురి పావని ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులవుతూ పలువురు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణుల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని, కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. అనంతరం ఐనవోలు మండలం గర్మిళ్లపల్లికి చెందిన కవితకు ఎస్సీ కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ.50వేల చెక్కును ఎమ్మెల్యే అందించారు.